





తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఖమ్మం, మహబూబ్ నగర్

గురువారం 22-8-2024 పేజీలు : 8





3

## రిజర్వేషన్‌లపై కేంద్రం కుట్ర

# పత్తాలేని ఫీజు రీయింబర్స్‌మెంట్

**ఖమ్మం:** మూడేళ్ళుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయా కళాశాలల యాజమాన్యాలు ఫీజు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఫీజు నిధులు విడుదల కాగానే తిరిగి డబ్బు వాపసు ఇస్తామని అంటున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలో 2021-22 నుంచి 2023-24 వరకు మూడు సంవత్సరాల్లో 171.13 కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయి. బీసీ సంక్షేమ శాఖ ద్వారా బీసీ విద్యార్థులకు రావలసిన బకాయిలు 131.35 కోట్లు ఉన్నాయి. ఈ బకాయిలు ఇలా ఉండగానే కొత్తగా చేరుతున్న విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకుంటున్నారు. బీసీ సంక్షేమ శాఖలోనే స్కాలర్‌షిప్ కోసం గత మూడేళ్లలో 1,35,000 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా వీరికి 118.4 కోట్ల రూపాయలు బకాయిలు పడ్డాయి. ఈబీసీ కేటగిరీ కింద ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం 6,984 మంది దరఖాస్తు చేసుకోగా వీరికి 12.95 కోట్ల రూపాయలు మంజూరు కావలసి ఉంది. బీసీ విద్యార్థులకు 131.35 కోట్లు రావలసి ఉండగా, ఎస్సీ సంక్షేమశాఖలో దరఖాస్తు చేసుకున్న 11,075 మంది విద్యార్థులకు 30.28 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉన్నది.



# నగరంలో వాటర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన తుమ్మల



**అక్షర విజేత ఖమ్మం టౌన్:**
ఈరోజు ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద గల ఐ టి హబ్ నుండి సి ఆర్ జి టవర్స్ వరకు నిర్మించ తలపెట్టిన స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ...

మిగతా 2లో...

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క




అక్షర విజేత ఎర్రుపాలెం:
రాష్ట్రాభివృద్ధిలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ వాటి అమలుకు శ్రీకారం చుట్టి నిర్దిష్ట ప్రణాళికతో ఊరకలేపిస్తున్న అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అని మండల ప్రజానీకం కొనియాడారు.

మిగతా 2లో...

# నగరంలో వాటర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన తుమ్మలు

అక్షర విజేత ఖమ్మం టౌన్:
ఈరోజు ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద గల ఐ టి హబ్ నుండి సి ఆర్ జి టవర్స్ వరకు నిర్మించ తలపెట్టిన స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు.ఖమ్మం ప్రజలు ఎంతోకాలం ఎదురు చూస్తున్న డ్రైనేజీ సమస్య పరిష్కారమైనట్లు ఉన్నది. వర్షాకాలం వస్తే ఐటి హబ్ వద్ద మోకాళ్ళ లోతు నీళ్ల నిలబడి వాహనాల సైలెన్సర్ లోకి ఇంజన్లోకి నీళ్లు పోయి వాహనాలు ఖరాబు అయ్యేవి. రెండు వందల లక్షల రూపాయల ఖర్చు అంచనా తో ఈ డ్రైనేజీ సమస్యకు మంత్రి తుమ్మల చొరవతో రూపకల్పన జరిగినది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకోళ్ల నీరజ, సాదు రమేష్ రెడ్డి డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్,



చావా నారాయణరావు, కమర్తపు మురళి మలీదు వెంకటేశ్వర్లు, పాలెపు వెంకటరమణ,, పద్మజా రెడ్డి, మేదరమెట్ల స్వరూపారాణి, లకావత్ సైదులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



అక్షర విజేత ఎర్రుపాలెం:
రాష్ట్రాభివృద్ధిలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ వాటి అమలుకు శ్రీకారం చుట్టి నిర్దిష్ట ప్రణాళికతో ఊరకలేపిస్తున్న అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అని మండల ప్రజానీకం కొనియాడారు. బుధవారం ఎర్రుపాలెం మండలంలో వివిధ గ్రామాలలోని అభివృద్ధి పనులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి జోరుగా శంకుస్థాపన చేశారు. మండల పర్యటనలో భాగంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు ఘనస్వాగతం పలికేందుక మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి సారధ్యంలోబాణాసంచ పేలుస్తూ డప్పుల దరువుల నడుమ,లంబాడి మహిళల దాన్సులతో అపూర్వఘన స్వాగతం పలికారు. తొలుత మీనవోలు నుంచి బనిగంళ్ళపాడు రహదారి కి రూ.1 కోటి 70 లక్షలు అంచనా విలువ గల రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ నుంచి పెగలపాడు వెళ్లే రోడ్డుకు రూ.2 కోట్ల 40లక్షలు వ్యయం గల రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కొత్తపాలెం నుండి గట్ల గౌరవం రోడ్డుకు రూ.20 కోట్లు, ఎర్రుపాలెం నుండి జమలాపురం,రాజుపాలెం వరకు నిర్మితఅంచనా విలువ రూ.25 కోట్లు, వెంకటాపురం నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకురూ.6 కోట్లు, బుచ్చిరెడ్డిపాలెం, వెంకటాపురం రోడ్డుకురూ.2 కోట్లు 20 లక్షలు, నారాయణపురం నుండి రాజుపాలెం రోడ్డుకు రూ.95 లక్షలు,రాజుపాలెం నుంచి కొత్తపాలెం రహదారి నిర్మాణ పనులకురూ.1 కోటి,60 లక్షలు అంచనా వ్యయంతో ప్రజా సమక్షంలో శంకుస్థాపన చేశారు. మొత్తంగా 60 కోట్ల రూపాయలను మండలానికి వెచ్చించినట్లు ఆయన తెలిపారు .ఇంత భారీ మొత్తంలో నిధులు సమకూర్చిన బట్టి విక్రమార్క కు మండల ప్రజానీకం పక్షాన, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తరపున ఆయనకు సుధాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్, ఎస్పై వెంకటేష్ ఆధ్వర్యంలోపోలీసు వారు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.వివిధ హోదాలో ఉన్నా అధికారులు, అనాధికారులు పాల్గొన్నారు

# ప్రశాంతతకు నిలయంగా భక్త రామదాసు ధ్యాన మందిరం

**ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తాం**

**రామదాసు ధ్యాన మందిర ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి**

**పాత జ్ఞాపకాలను పదిలం చేయడం సంతోషకరం: ఎంపీ రఘురాం రెడ్డి**

అక్షర విజేత నేలకొండపల్లి
శ్రీ సీతారాముల వారి జీవిత విశేషాలు, భక్త రామదాసు భక్తిని కళ్ళకు కట్టినట్లు కుడ్య చిత్రాలతో కూడిన భక్త రామదాసు ధ్యాన మందిరం ప్రశాంతతకు నిలయంగా ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.3 కోట్ల వ్యయంతో భక్త రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో నిర్మించిన ధ్యాన మందిరాన్ని మంత్రి పొంగులేటి ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి, ధ్యాన మందిరంలోని నిర్మాణ శైలిని ఆసక్తిగా పరిశీలించారు. కొన్ని శతాబ్దాల కిందట భక్త రామదాసు జీవించిన గృహంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాములోరి మీద ఉన్న అపారమైన దైవ భక్తితో భద్రాచలంలో దేవాలయాన్ని కట్టించారని.. అంతటి మహా భక్తుని ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భక్త రామదాసు నిర్వాహక కమిటీ బాధ్యుల సూచన మేరకు..ఈ ఆడిటోరియం చుట్టూ ప్రహరీ నిర్మిస్తామని అభయమిచ్చారు. నేలకొండపల్లిని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ఇక్కడ బౌద్ధ స్థూపాన్ని అభివృద్ధి చేస్తామని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చేలా చూస్తామని తెలిపారు. మార్పు రావాలని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, వారి సంక్షేమమే తమ లక్ష్యం అని అన్నారు. రాములోరి కోసం భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసనీ..ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. అన్ని వర్గాల సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామని ప్రకటించారు.

**ఇది చాలా శుభ పరిణామం..: ఖమ్మం ఎంపీ**

శతాబ్దాల కిందట భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి దేవస్థానాన్ని కట్టించిన భక్త రామదాసు పేరిట ధ్యాన మందిరాన్ని నిర్మించడం ఎంతో శుభ పరిణామం అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఇక్కడ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముదిగొండ నూతన సిఐని సన్మానించిన మండల ఎంఆర్పిఎస్ నాయకులు



అక్షర విజేత ముదిగొండ:
మండల నూతన సిఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితినాయకులుమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగాసీఐనిసన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి నాయకులు ముదిగొండ మండల ఇన్చార్జి ఎల్ బద్రం మాదిగ, మండల నాయకులు ఎల్ ఆకాశమాదిగ, జొన్నలగడ్డ నాగ మాదిగపాల్గొన్నారు.

# శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి జాతరకు ముస్తాబ్ అవుతున్న దేవాలయం

అక్షర విజేత మల్దకల్
మల్దకల్ మండల్ పరిధిలోని సద్దాలోని పల్లి గ్రామంలో స్వయంభు శ్రీకృష్ణస్వామిదేవస్థానం( దేవాలయం) కళాత్మక ముస్తాబ్ అవుతున్న ఆలయం, ప్రతి సంవత్సరంలో ఆగస్టు మాసంలో పౌర్ణమి శ్రవణ పుబ్బ మగా కార్తె కలిసే వర్షాకాల సమయంలో, కలిమి చెట్లు పులకించే పండ్లు కాసే సందర్భంలో జాతర జరుపుకుంటున్న మహానుభావుడు శ్రీకృష్ణ భగవానుడు 33 వేల కోట్ల దేవతలలో శ్రీకృష్ణ పరమాత్ముడు ఈయన ఒకరు అని చెబుతున్న పండితులు, అర్చకులు, వేద సిద్ధాంతులు ఇందులో భాగంగా భారతదేశంలో దక్షిణ మధ్య ఉన్న కృష్ణ తుంగభద్ర నదుల మధ్య నడుమ ఒ పల్లె వాడలోవెలసిన గొప్పమహాత్ముడుఅని గ్రామ పెద్దలు చెప్పారు.

# మండల కేంద్రంలోని పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మిత తనిఖీ

**కస్తూర్బా పాఠశాలలో నిత్యవసరాల వస్తువులను తనిఖీ**

**విద్యార్థులకు నాణ్యతమైన భోజనాన్ని అందించాలి**

**ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శన**

అక్షర విజేత వీపనగండ్ల:



వీపనగండ్ల మండల కేంద్రంలో బుధవారం నాడు వివిధ పాఠశాలలను మరియు పంట పొలాల పరిశీలనను జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అకస్మిక తనిఖీలు చేశారు. అదేవిధంగా కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలన చేశారు. అదేవిధంగా నిత్యవసరాల వస్తువులను పరిశీలించి ఎస్ఓ అరుణకు ఎప్పటికప్పుడు గడువు తేదీ చూడాలని తెలిపారు. అదేవిధంగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్ఓకు సూచనలు ఇచ్చారు. ఇదే కాకుండా విద్యార్థులకు మంచి తాగునీటిని అందియాలని తెలిపారు. వెంటనే బాలికల పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు అందిస్తున్నటువంటి భోజనం నాణ్యతంగా ఉందా లేదా అని కలెక్టర్ ఆదర్శ సురభి, హెచ్ఎం భోజనం చేయడం జరిగింది.ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించాలని కలెక్టర్ కు చెప్పడంతో వెంటనే ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి పాఠశాలలను పర్యవేక్షణ చేసి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పూర్తి చేయాలి అని ఎంపీడీవో జి శ్రీనివాస్ రావుకు,గ్రామ సెక్రెటరీ విక్రమ్ తెలియపరిచారు. గ్రామ పెద్దలు ఆదేశాల మేరకు అమ్మాయిపల్లి సమీపంలో ఉన్నటువంటి కాలనీవాసులు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దుర్వాసనతో కాలనీవాసులు అనేకమైన రోగాల బారిన పడుతున్నారని చెప్పడంతో ఆ పరిసర ప్రాంతాన్ని పరిశీలించి వెళ్లారు.

### మహిళా డాక్టర్ పై అత్యాచార ఘటన
## నిందితుడిని కఠినంగా శిక్షించాలి
### మాజీ జడ్పీ చైర్మన్ సరిత



**అక్షర విజేత జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**
కోల్కత లోని ప్రభుత్వ ఆర్జీకర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రి లో ఈనెల 9న మహిళా డాక్టర్ అత్యాచారం, హత్యకు కారణమైన నిందితుడి కఠినంగా శిక్షించాలని సరిత డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో కోల్కతా మహిళా డాక్టర్ పై జరిగిన ఘటనకు వైద్యులు, వైద్య సిబ్బంది అధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి దాక్టర్ల నిరసనకు మద్దతు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దవాఖానలో వైద్య సిబ్బందికి, మహిళలకు భద్రత లేకపోవడం వ్యవస్థ వైఫల్యమే నని,మహిళలకు రక్షణ కల్పించాలని మహిళల పట్ల గౌరవ మర్యాదలు కల్పించే వరకు ఉద్యమాలుజరుగుతుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లప్ప, పులిపాటి వెంకటేష్, నరహరి గౌడ్, తుమ్మల నర్సింహులు, కొటేష్,భాస్కర్ యాదవ్,జనార్ధన్ రెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,రంజిత్ కుమార్,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి,గోపాల్ వర్మ,కేడిఆర్ మధు,కుర్వ శ్రీనివాసులు,ఆనంద్ గౌడ్,డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు

### వ్యక్తిగత కారణాలతోనే
## గద్వాల్ సిఐ లీవ్ పై వెళ్ళారు
### డి.ఎస్పి సత్యనారాయణ



**అక్షర విజేత గద్వాల్ టౌన్**
గద్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న బీమ్ కుమార్ వ్యక్తిగత కారణాలతోనే లీవ్ పై వెళ్లారని, లీవ్ లో వెళ్ళడానికి ఏలాంటి రాజకీయ వత్తిళ్ల లేవని డి.ఎస్పి సత్యనారాయణ మీడియా కు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.గద్వాల్ సిఐ సోదరుడికి పెరాలసిస్ స్ట్రోక్ రావడం వల్ల కర్నూల్ లోని ఒక హాస్పటల్ నందు చికిత్స పొందుతున్నారని అందుకు సి ఐ 3 రోజుల లీవ్ పై వెళ్లడం జరిగిందనీ, అందుకు ఏలాంటి రాజకీయ వత్తిళ్లు గానీ ,రాజకీయ కారణాలు గాని లేవని జిల్లా డి .ఎస్పి మీడియాకు వివరణ ఇవ్వడం జరిగింది

### ముదిగొండ మండల పోలీస్ స్టేషన్
## ఎస్‌హెచ్ఓగా సీఐ వద్దేపల్లి మురళి

**అక్షర విజేత ముదిగొండ :**
ఇప్పటి వరకు ఖమ్మం స్పెషల్ బ్రాంచ్ సిఐగా విధులు నిర్వహించి ముదిగొండ మండల పి ఎస్, ఎస్ హెచ్ ఒ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సీఐ వద్దెల్లి మురళి మాట్లాడుతూ ముదిగొండ పారిశ్రామిక ప్రాంతం కావడం, మండలం విస్తీర్ణం ఎక్కువగా ఉండటం వల్ల పోలీస్ స్టేషన్ స్థాయిని పెంచడం జరిగింది. ప్రస్తుతం గ్రామాల్లో అధికంగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు మూడో నేత్రంగా పనిచేస్తాయి. ప్రతి గ్రామంలో అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకుంటాం. అక్రమ రవాణా, వ్యాపారం పై చర్యలు తీసుకుంటాం అని చెప్పారు.

# రిజర్వేషన్‌లపై కేంద్రం కుట్ర

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు
- మందకృష్ణ మాదిగ రిజర్వేషన్లకు వ్యతిరేకి - వర్గీకరణ పై సుప్రీంకోర్టు పునరాలోచించాలి
- రిజర్వేషన్లను కాపాడుకుందాం - భారత్ బంద్ లో భాగంగా నిరసన



**అక్షర విజేత జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:**
కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ వర్గీకరణకు అనుకూలంగా ఉంటూ భవిష్యత్ తరాలలోఎస్సీ,ఎస్టీ లకు రిజర్వేషన్లు లేకుండా చేసే కుట్ర పన్నుతుందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ఆ పార్టీ చీఫ్ మాయావతి ఆదేశాల మేరకు బహుజన సమాజ్ పార్టీ నాయకులు బుధవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత్ బందులో భాగంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ వర్గీకరణకు అనుకూలంగా ఉంటూ క్రిమిలేయరు విధానాన్ని అమలు చేస్తామంటూ భవిష్యత్ తరాలలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ వ్యతిరేకులని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీ.. మాట తప్పడం జరిగిందన్నారు.

నాడు పార్లమెంటులో మెజార్టీ కలిగిన బిజెపి ఎందుకు వర్గీకరణ చేయలేదని మండిపడ్డారు. నేడు కూడా మెజారిటీ ఉన్న బిజెపి రాజ్యాంగాన్ని సవరించకుండా ఎట్లా వర్గీకరణ చేస్తామని ఎమ్మార్పీఎస్ కు వత్తాసు పలుకుతుందన్నారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కొరకే బిజెపి వ్యవహరిస్తుందన్నారు. ఆగస్టు ఒకటవ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగకు ఎలాంటి సంబంధం లేదన్నారు.పంజాబు ప్రభుత్వం వర్సెస్ దేవేందర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటాల ద్వారానే వచ్చిందని మాదిగలను మరోసారి మందకృష్ణ మాదిగ మోసం చేస్తున్నారని అన్నారు. మాదిగ జనాభాకు అబద్దాలు చెప్పితే మందకృష్ణను రాష్ట్రంలో ఎక్కడ తిరగనివ్వరని అన్నారు. అదేవిధంగా వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసుకోవచ్చని తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు మరోసారి తీర్పును పునరాలోచించాలని అన్నారు. వర్గీకరణ పేరుతో ఎస్సీ, ఎస్టీలను విడదీసి రాజ్యంలో బిజెపి ఉండాలని ఆలోచిస్తుందన్నారు. బహుజన ఉద్యమాలకు ఎస్సీ ఎస్టీలే ప్రామాణికం. వారిని విడదీసి అధికారంలో ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నా అన్నారు. అదేవిధంగా ఎస్సీలను వర్గీకరిస్తే ఏ , డీ లో మిగిలిపోయిన పోస్టులను బ్యాక్లాగ్ పోస్టులుగా వేయకుండా అనంతరం వచ్చే నోటిఫికేషన్లు ఓపెన్ కేటగిరీ కింద వేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల ఎస్సీలు నష్టపోయే అవకాశం ఉందని పిలుపునిచ్చారు. వర్గీకరణకు బహుజన సమాజ్ పార్టీ వ్యతిరేకమని భావించే మాదిగలు ఒక విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎవరి జనాభా ఎంతో.. వారి వాటా అంతా అని నినాదంపై బహుజన సమాజ్ పార్టీ పనిచేస్తుందన్నారు. కేవలం విద్యా ఉద్యోగ రంగాలలో మాత్రమే రిజర్వేషన్లు కాకుండా.. అన్ని రంగాలలో ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా ఉండే విధంగా పార్టీ పనిచేస్తుందన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కావాలని మందకృష్ణ మాదిగ ఎందుకు పోరాటం చేయలేదన్నారు. సంపదలలో, పరిశ్రమలలో, ఓపెన్ క్యాటగిరిలలో రిజర్వేషన్ కావాలని ఎందుకు పోరాటం చేయలేదని అన్నారు. అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారం ద్వారానే సాధ్యమని చెప్పిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాటలో ఎస్సీ, ఎస్టీలు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసన్న, ధర్మ తేజ ,సుంకన్న,రాజు ఎల్లప్ప,శివన్న మరియు ఇతరులు ఉన్నారు.

### గోడకూలి మరణించిన శ్రీకృతి కుటుంబ సభ్యులను పరామర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**అక్షర విజేత అయిజ**



జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని 14వ వార్డులో నివాసం ఉంటున్న చాకలి నరసింహులు కుటుంబ సభ్యులతో నిన్న రాత్రి నిద్రస్తుండగా ఆకస్మాత్తుగా గోడకులి నర్సింలు కూతురు శ్రీకృతి 8మరణించింది. నరసింహులు భార్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాస్పిటల్ కి చేరుకొని. నర్సింలు కుటుంబ సభ్యులకు పరామర్శించి. అలాగే డాక్టర్లతో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## ప్రమాదపు అంచుల దగ్గర్లో మునిగిపోయే పల్లె

**అక్షర విజేత గట్టు**



ఎప్పుడు ఎప్పుడు రాత్రి పూట గ్రామంలోకి వరద నీరు వచ్చి మునిగిపోతుందా అని భయ ఆందోళనలో బిక్కు బిక్కుమని బ్రతుకుతున్న పరిస్థితులలో ప్రజలు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని చిన్నోని పల్లి గ్రామంలో ఎవరికి చెప్పుకోలేక కుమిలిపోతున్నరు ఎందుకంటే ఎవరు చెప్పినా మా బాధలు తీర్చలేని పరిస్థితిలో తెలంగాణలో మా గ్రామం ఉంది అని ఆందోళన చెందుతున్నారు మొన్న కురిసిన ఒక్క వర్షానికి భారీగా వరద ఒక చిన్నవాగు రెండు పెద్ద వాగు నీరు వచ్చి చేరడంతో ఇప్పటికీ వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి అప్పుడున్న బి ఆర్ ఎస్ పార్టీ అన్యాయం చేసింది ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాము దయచేసి మా గ్రామం సంబంధిత అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులు మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాం రిజర్వాయర్ ముంపునకు త్యాగం చేసిన రైతుల పైన దయ కలిగించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.